సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
15 వ వసంతంలోకి
మహబూబ్‌నగర్ వనపర్తి నాగర్‌కర్నూల్ జోగులాంబ నారాయణపేట్
శనివారం 6 ఆగస్టు 2022 : పేజీలు 8



# దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**-ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి -దళితబంధు షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే**



దళితబంధు షాపు ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల, మేజర్‌న్యూస్ : దళితుల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ దళితబంధు పథకం ద్వారా రూ. 10లక్షలు అందజేస్తున్నారని, వీటిని సద్వినియోగం చేసుకుని లబ్ధిదారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గద్వాల పట్టణంలోని జమ్మిచేడుకు చెందిన ద్వారక రాణి దళితబంధు పథకం ద్వారా ద్వారక ట్రేడర్స్, స్టీల్ షాపును ఏర్పాటు చేయగా, ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితబంధు పథకం ద్వారా లబ్ధిపొందిన వారు ముఖ్యమంత్రి ఆశయాలకనుగుణంగా ఆర్థికాభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు. సమాజంలో దళితులందరు ఆత్మధైర్యంతో బతికేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, మార్కెట్ చైర్‌పర్సన్ రామేశ్వరమ్మ, ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, జమ్ములమ్మ ఆలయ కమిటి చైర్మన్ సతీష్, కౌన్సిలర్లు, తెరాస నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్పాదకరంగాల్లో మహిళలు రాణించాలి : అదనపు కలెక్టర్



నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్ న్యూస్ ః డ్వాక్రా సంఘాల ద్వారా, ఆయా సంఘాల మహిళలకు, ప్రజలకు బ్యాంకింగ్ సేవలను విస్తరిస్తూ అందించే కార్యక్రమంలో భాగంగా శిక్షణ పూర్తి చేసుకున్న బ్యాంకింగ్ సఖిలకు డివైస్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి, వాటిని సంబంధిత సఖి బ్యాంకింగ్ మహిళలకు జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మనుచౌదరి 17 మంది గ్రామీణ బ్యాంకింగ్ సఖీలకి శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు, డివైస్‌లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రోత్సహించాలి, ఉత్పాదక రంగాల్లో మహిళలు రాణించాలన్నారు. గ్రామీణ స్వయం సహాయక సంఘాల ఆర్థిక ప్రగతికి జిల్లాలో అనేక కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయన్నారు. మహిళల ఆదాయ మార్గాలను పెంచాలంటే వారి నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. ప్రతి మహిళ, పౌరుడు ఇవ్వాళ్ల ఏదో ఒక బ్యాంక్‌తో అనుసంధానం కలిగి ఉన్నారు కాని, బ్యాంకుల సేవలు అంతగా విస్తరించి లేవన్నారు. అందుకు వాటిని విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలోనే జిల్లా నలుమూలల విస్తరించి ఉన్న మహిళా సంఘాల బ్యాంకింగ్ సేవలను, ప్రజల సేవల కోసమే, మహిళా స్వయం సంఘాలకు శిక్షణ ఇచ్చి, బ్యాంకు సఖీలను ఏర్పాటు ప్రభుత్వం చేస్తుందన్నారు. పేద, నిరుపేద నిరుద్యోగ మహిళలకు వారికి వారి కుటుంబానికి ఇదొక చక్కటి జీవనోపాది లభిస్తుందన్నారు. దీని వలన ఈ నిరుద్యోగ మహిళలకు ఉద్యోగ ఉపాధితో పాటు వారు చేసిన లావాదేవీలపై 5 నుండి 8 శాతం సేవా రుసుం లభిస్తుందన్నారు. నెలకు మొదట్లో 5 నుండి రూ. 10వేలు సంపాదించడంతో పాటు 2,3 సంవత్సరాలలో రూ. 20 నుండి రూ. 25వేలు సంపాదించుకునే వెసులుబాటు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఆర్‌డీఓ లక్ష్మీనారాయణ, డీపీఎం అరుణాదేవి, డీఆర్‌డీఓ ఏఓ నటరాజ్ , ఏపీజీబీ ఆర్‌ఎంఓ బీన్స్ రావు, ఉదయ్‌కుమార్, శివ , వివిధ బ్యాంకుల ప్రతినిధులు, అధికారులు, మండలాల నుంచి వచ్చిన స్వయం సహాయక సంఘాల బ్యాంకింగ్ సఖీలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి







జడ్చర్ల మేజర్ న్యూస్ ః జడ్చర్ల మండలంలోని పెద్దపల్లి చిన్న పల్లి గ్రామాలలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. పెద్దపల్లి గ్రామంలో నూతన పాఠశాల భవనం అలాగే చిన్నపల్లి గ్రామంలో నూతన అంగన్వాడి భవ నాలను ప్రారంభించారు. అలాగే గ్రామలలో పలు సిసి రోడ్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా హరితహారం కార్యక్రమం ఈ గ్రామలలో సరిగా చేపట్లేదని అధికారులపై మండిపడ్డారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని పరిసరాలను ఎవరికి వారు శుభ్రం చేసుకోవాలని సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్వో లక్ష్మీనారయణ ఎంపీడీవో మండల తెరాస పార్టీ అధ్యక్షుడు రఘుపతి రెడ్డి ఏఎంసీ డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి మురా డైరెక్టర్ శ్రీకాంత్ ఆయా గ్రామాల సర్పంచ్ ఉప సర్పంచ్లు టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా నాభిశిల ఊరేగింపు



నారాయణపేట జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్:జిల్లా కేంద్రంలో శుక్రవారం సత్యనారాయణ చౌరస్తాలో నాభిశిలా బొడ్రాల రథోత్సవానికి పూజలు నిర్వహించి భజన సంకీర్తనలతో మేళా తాళలతో మహిళల మంగళ హారతులతో కోలాటా విన్యాసాలతో బతుకమ్మ పాటల బొడ్డెమ్మలతో భక్తిశ్రద్ధల సుభాష్ రోడ్ వరకు ఊరేగింపు నిర్వహించారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణలతో జలదివాసం, మహా గణపతి హోమం, నవగ్రహ పూజ, మహా మంగళ హారతి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్స్ లర్స్ బండిరాజేశ్వరి శివరాం రెడ్డి, అనూష చిన్నారఘు, సిద్ధి విశాలాక్షి, గందే చంద్రకాంంత్, మన్నే వెంకట్రములు, సరాఫ్ కృాఎష్ణ, నక్క కిష్టప్పప, సరాఫ్ నాగరాజు, కొనంగేరి హన్మంంత్, లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్, గోవింద్ గెరి లక్ష్మీకాంత్, మన్నే రామకృా ఎష్ణ, మహిళలు, వార్డ్ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను రాజును చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

లింగాల, మేజర్ న్యూస్ ః రైతులను రాజును చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని డీసీసీ అధ్యక్షుడు , మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మండలంలో ఐదు రోజుల పాటు కాంగ్రెస్ నిర్వహించిన రచ్చబండ కార్యక్రమం శుక్రవారం సాయంత్రం లింగాల మండల కేంద్రంలో ముగిసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలోనే ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు, అర్హతగల వారికి రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. కాంగ్రెస్ హయాంలోనే చెక్ డ్యాంలు, బిటి రోడ్లు వేయడం జరిగిందన్నారు. అంతకు ముందు లింగాల మండల కేంద్రంలో వివిధ కాలనీలలో పర్యటిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండ గడుతూ వరంగల్ రైతు డిక్లేషన్ గురించి కాలనీ వాసులకు వివ రంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రంగినేని శ్రీనివాసరావు, కాంగ్రెస్ అధ్యక్షులు నాగేశ్వరరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండల్ రావు, జ్ఞానేశ్వర్‌రెడ్డి, మండల యువజన కాంగ్రెస అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్, పట్టణ అధ్యక్షులు పూజారి వెంకటయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### వికలాంగుల హక్కుల జాతీయ వేదిక అధ్యక్షుడు రాజశేఖర్ జన్మదినం వేడుకలు



నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్ న్యూస్ ఃవికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఇండియా నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు , విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు. కందూనురు నిరంజన్ జిల్లా కేంద్రంలోని ట్యాంక్ బండ్‌పై వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఇండియా జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ జన్మదినం ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి శుబాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిండు నూరేళ్లు జీవించాలని వికలాంగులకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎస్సీ కమిటీ జిల్లా ప్రెసిడెంట్ రాంమోహన్, జిల్లా టౌన్ ప్రెసిడెంట్ భీంసాగర్ , ప్రధాన కార్యదర్శి బాలపీరు, ఉపాధ్యక్షుడు నిరంజన్, ప్రచార కార్యదర్శి రాము, వర్కింగ్ ప్రెసిడెంట్ గణేష్, మల్లమ్మ, ప్రధాన కార్యదర్శి అంజనమ్మ, వికలాంగులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర వజ్రోత్సవాలు ఘనంగా నిర్వహించాలి



వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :స్వాతంత్ర వజ్రోత్సవాలను ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకొని నిర్ధేశించిన సమయం వరకు విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ విక్రమసింహారెడ్డి మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వజ్రోత్సవాల్లో భాగంగా శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వజ్రోత్సవాల విజయవంతంపై విధి విధానాలను ప్రకటించారు. ఈ నెల 8 నుంచి 22 వరకు జరిగే స్వాతంత్ర వజ్రోత్సవాలకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా భావించి విజయవంతం చేసేందుకు కృషి చేయాలని కోరారు. వజ్రోత్సవాలు ముగిసే వరకు ఎవరికి సెలవులు ఇవ్వబోమని సూచించారు. కార్యక్రమంలో మేనేజర్లు ఖాజా, రషీద్ , రెవెన్యూ అధికారి అనిల్, మెప్మా అధికారి బాలరాజు, సీనియర్ అసిస్టెంట్స్ సాయిరాం, ఆశోక్ , బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

### అక్రమంగా పందులను తరలించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి



మాగనూరు, మేజర్ న్యూస్ ఃమండల పరిధిలోని నెరడ్ గ్రామంలో గురువారం ఎంపీడీఓ సుధాకర్‌రెడ్డి, ఎంపిఓ జైపాల్‌రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శిలు కలిసి దౌర్జన్యంగా ఎరుకల కులస్తులను పోలీసులతో భయపెట్టించి దాదాపు 300 పందులు పొరుగు రాష్ట్రానికి తరలించారని ఎరుకాల సంఘం నాయకులు తిమ్మప్ప, ఆశోక్ , రాజప్ప, చరణ్, సిద్దు, నాగప్పలు వినతి పత్రంలో పేర్కొన్నారు. పందులు తరలించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం మండల పరిషత్తు కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ రామకృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్టీ ఎరుకల కులానికి చెందిన మేము వారు వంశపారంపర్యంగా పందుల పెంపకం ఆధారంగా ఏడూ కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నామని, తమను పట్టింకోకుండా ఉన్నట్లుండి పందులను తరలిస్తే మా కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలన్నారు.

### నిండు కుండల ప్రవహిస్తున్న వాగులు , వంకలు

మాగనూరు, మేజర్ న్యూస్ ఃమండలంలో వివిధ గ్రామాల్లో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి మండలంలోని వాగులు, వంకలు నీటితో పొంగిపోర్లుతున్నాయి. వాగులు పెద్ద ఎత్తున నీరు ప్రవహించడంతో మాగనూరు నుండి వర్కూరు వెళ్లే రహదారి, బైరంపల్లి నుండి నేరెడగంకు వచ్చే రహదారి కల్వట్ల వద్ద నీరు ప్రవహించడం వల్ల ప్రయాణికులకు రాకపోకలకు ఇబ్బందిగా ఏర్పడింది. మాగనూరు చిన్న వాగు తీరం వెంబడి ఉన్న పొలాల్లోకి నీరు చేరడంతో మోటార్లు నీట మునిగిపోయాయి. గ్రామాల్లో వర్షపు నీరు నిలవడం జరిగిందన్నారు. మాగనూరు పెద్ద చెరువు అలుగు పారింది. గ్రామాల చెరువులో కూడా పెద్ద ఎత్తున నీరు చేరుతున్నదని, నీట మునిగిన పంట పొలాలను పరిశీలించి ప్రభుత్వం ఆదుకోవాలని ఆ గ్రామాల రైతులు కోరుతున్నారు.

# అగ్నిపత్ను వెంటనే రద్దు చేయాలి

### కాంగ్రెస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ



నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్ న్యూస్ ఃఅధిక ధరలు పెంచి దేశ ప్రజల ఆదాయానికి గండికొడుతూ రాజ్యాంగానికి విరుద్ధంగా ఇతర పార్టీ ఎమ్మెల్యేలను కొంటు ఓటు విలువలు దిగజారుస్తున్న బీజేపీ పార్టీకి బుద్ధి చెప్పాలని డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ ప్రజలకు సూచించారు. శుక్రవారం నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుదలకు అగ్నిపత్ పథకం రద్దుకు వ్యతిరేకగా జిల్లా కలెక్టరేట్ ముందు మహాదణ్ణాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యావసర సరుకుల ధరలు కొండేకాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పెట్రోల్ , డిజిల్ వంట గ్యాస్ , వంట నూనెల ధరలు పెంచి పేద మధ్య తరగతి కుటుంబాల నడ్డి విరుస్తున్నారని తెలియజేశారు. దేశం కోసం కుటుంబాన్ని ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాడుతున్న సైనికుల విలువైన దిగజారుస్తూ ప్రవేశపెట్టిన అగ్నిపత్ పథకం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నిత్యావసర ధరలను తగ్గించే వరకు కాంగ్రెస్ పార్టీ ప్రజల తరపున నిత్యం పోరాడుతూ ఉంటుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగొచ్చే వరకు ఊరుకునే ప్రసక్తి లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అర్థం రవి, వైస్ ఎంపీపీ కోటయ్య, తాడూరు జడ్పీటీసీ రోహిణి గోవర్ధన్‌రెడ్డి, సలీం అహ్మద్ , మల్లేష్, టీపీసీసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రంగినేని జగదీశ్వర్ , జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు రాముయాదవ్ , జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు రోహిణిరెడ్డి, కొల్లాపూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి ఉదయ్ , కొల్లాపూర్ టౌన్ అధ్యక్షులు కాంతారావు, కొల్లాపూర్ మండల అధ్యక్షులు పరశరాం నాయుడు, పానగల్ , మండల అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, చిన్నంబావి, మండల అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ , శాంతయ్య, ఫరిద్ అహ్మద్, కిరణ్‌కుమార్, నర్సింహాయాదవ్ , శివ ప్రసాద్ , కురుమయ్య పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్‌కు భారతరత్న ఇవ్వాలి



నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్ న్యూస్ ః జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 1వ తేదీ నుంచి తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ జయంతి కార్యక్రమాన్ని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముందస్తు జయంతి ఉత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రంలో ట్యాంకుబండ్ పైన తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి కేక్ కట్ చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సేన రాష్ట్ర అధ్యక్షుడు బూరుగుపల్లి కృష్ణయాదవ్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్‌కు తెలుగు , హింది, ఉర్దూ, ఆంగ్ల భాషలలో అత్యంత ప్రావీణ్యం కలిగిన అటువంటి వ్యక్తని ఆయన కొనియాడారు. ఉమ్మడి రాష్ట్రంలో భాషా ప్ర. ఉక్త రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు తెలుగు బాష పేరుతో ఆంధ్ర వాళ్ళు పెత్తనంతో తెలంగాణ అన్ని రకాలుగా అణచివేయబడుతున్నదని భావించి ప్రత్యేక రాష్ట్రమే ఏకైక మార్గమని భావించి తన జీవితాన్ని మొత్తం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై అంకితం చేసి తెలంగాణ ఇంకొక రెండు సంవత్సరాలకు ఏర్పడబోతుందని అనే ముందు 2011 సంవత్స,రం జూన్ 21న ఆయన ఐరణించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాళ్ల నిరంజన్, జిల్లా వర్కింగ్ అధ్యక్షుడు కుంభం మల్లేష్‌గౌడ్, జిల్లా కన్వీనర్ రవిందర్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మూలింటి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ గౌడ్ , బీసీ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి గంగోజి , తాలుకా అధ్యక్షులు కొట్ర శ్రీనివాసులు, జిల్లా నాయకులు రామయ్యయాదవ్ , పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి మందిరంలో వరలక్ష్మీ వ్రతాలు



నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్ న్యూస్ ఃశుభకృత్ నామ సంవత్సరంలో శ్రావణ మాసం రెండవ శుక్రవారం అష్టమి అధి స్వాతి నక్షత్రం రావడంతో మహిళలు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీ సత్యసాయి బాబా మందిరంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు 72 కుటుంబాలచే శాస్త్రోక్తంగా వేదమంత్రాలతో నిర్వహించినట్లు సత్యసాయి సేవా సమితి కన్వీనర్ హకీం విశ్వప్రసాద్ తెలిపారు. శుక్రవారం సత్యసాయి బాబా ఆలయ ప్రధాన అర్చకులు వావిలాల రాజశేఖర్ శర్మ వరలక్ష్మి వ్రత కథ విధానాన్ని వేదమంత్రో చరణల మధ్య భక్తులకు వివరిస్తూ పూజా విధానాన్ని నిర్వహించారు. అనంతరం ఆలయంలో భక్తులకు సామూహిక అన్నప్రసాద పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి ప్రశాంతి చారిటబుల్ ట్రస్ట్ కన్వీనర్ ఎలిమే, ఈశ్వరయ్య, వివిధ సాయి కన్వీనర్లు సత్యనారాయణ, విజయభాస్కర్, శారద, సత్యసాయి 400 మంది భక్తులు , మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలి



తెల్కపల్లి, మేజర్ న్యూస్ :వీఆర్ఏల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నాగర్‌కర్నూల్ జిల్లా బీసీటీఏ అధ్యక్షులు భాస్కర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వీఆర్ఏల నిరవదిక సమ్మెకు జిల్లా మండల ఉపాధ్యాయ సంఘాలు బీసీటీఏ, యూటీఎఫ్ , ఆర్‌యూపీపీ, బీఎస్పీ పార్టీ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలని, అర్హులైన వారికి ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సునీల్‌కుమార్, ఆర్‌యూపీపీ మండల కార్యదర్శి ఆనంద్ , లింగాల్, మండల్ బీసీటీఏ ప్రధాన కార్యదర్శి , తిరుపతయ్య, సీఆర్పీలు , బీఎస్పీ పార్టీ మండల కో ఆర్డీనేటర్ ఆర్. శంకర్, పార్టీ మండల నాయకులు వీఆరఏ జిల్లా జాక్ చైర్మన్ , ఆర్. విజయ్ జిల్లా సెక్రటరీ జనరల్ కె. అంజనేయులు, మండల జాక్ చైర్మన్ కె. ఆశోక్, కో చైర్మన్ ఇబ్రహీం, సెక్రటరీ జనరల్ రాము, కో కన్వీనర్లు బాలమ్మ సాయి, సైదులు , సుల్తాన్ , వీఆర్ఏలు పాల్గొన్నారు.

మాగనూరులో ...



విఆర్ఏలకు అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని మాగనూర్ ఎంపీపీ శ్యామలమ్మ, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్‌గౌడ్, విద్యాసాగర్‌లు అన్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ముందు వీఆర్ఏలు 12వ రోజు నిరవ ధిక సమ్మె చేపట్టారు. మద్దతుగా బీజేపీ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఓబుళాపురం సర్పంచ్ నారాయణ, మాజీ సర్పంచ్ అంజప్పగౌడ్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిలు కనుక రాజ్, ఆశోక్‌గౌడ్, సీనియర్ నాయకులు కిష్టప్ప, లింగప్ప, విజయ్‌కుమార్, వీఆర్ఏల జిల్లా కో కన్వీనర్ యాదయ్య, వీఆర్ఏలు ఉజ్జెల్లి వెంకటేష్, సత్యనారాయణ, హన్మంతు, గజరం దొడ్డి వెంకటయ్య, నర్సింహ, సురేష్, మాధవి, గీత, సునీత, రాజేశ్వరి, అజీమా, అంజనేయులు, మారుతి తదితరులు పాల్గొన్నారు.



అయిజలో ...

గత కొన్ని రోజుల నుంచి నిరవధిక సమ్మె చేస్తున్న వీఆర్ఏల సమ్మె బీజేపీ పార్టీ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎస్. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ 12 రోజుల నుంచి నిరవధిక సమ్మె చేస్తున్న వీఆర్ఏల ధర్నాకు స్పందించకపోవడం సిగ్గుచేటని ఆయన అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం వీఆర్ఏలతో 24 గంటలు పని చేయించుకుంటుందని, తెలంగాణ వస్తే ధర్నాలు, రాస్తారోకులు , నిరసన కార్యక్రమాలు ఉండవని చెప్పిన కేసీఆర్ ఈ రోజు రోడ్డుమీద

నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. అసెంబ్లీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు జిల్లా రమేష్ , ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్‌యాదవ్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి జిల్లా జి. లక్ష్మణ్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు అంజి, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు వీరయ్యాచారి, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి బీజేవైఎం పరశురాం, శివ తదితరులు పాల్గొన్నారు.

### మోజెర్ల ఉద్యాన కళాశాల శాస్త్రవేత్తల పంట పొలాల పర్యటన



పెద్దమందడి, మేజర్ న్యూస్ ఃశ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలోని మోజెర్ల ఉద్యాన కళాశాల శాస్త్రవేత్తల బృందం శుక్రవారం చిన్న మందడిలో పలు కూరగాయాల పొలాలను పరిశీలించిందని అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పిడిగేమ్ సైదయ్య తెలిపారు. ఈ పర్యటనలో అధిక వర్షపాతం వల్ల కూరగాయాల పంటలలో వేరుకుళ్లు తెగుళ్లను పరిశీలించి, రైతులు తమ తోటలలో నిలిచిన నీరు పోవడానికి చిన్న చిన్ నకాల్వలు ఏర్పాటు చేసుకుంటే, మొక్కల వేర్లు కుల్లిపోవని, స్థానికంగా చీడపీడలను తట్టుకునే రకాలను ఎంపిక చేసుకోవాలన్నారు. వేరుకుళ్లు తెలుగు నివారణకు ట్రై కోడర్మా విరిడి, సుడోమొనస్‌ను పాదులలో పోసుకొవాలని నాగరాజు రైతులకు సూచించారు. మాసన్న కూరగాయాల క్షేత్రంలో ఉద్యాన కళాశాల నుంచి పంపిణీ చేసిన నారుతో టమాటో పంట నాణ్యమైన దిగుబడితో ఏపుగా పెరుగుతోందని గుర్తించి పరిశీలించారు. శేఖర్ తోటలో టమాట, వంగ, మిర్చి, బీర , కాకర పంటలలో వివిధ చీడ పీడలను గుర్తించి వాటికి తగు నివారణ చర్యలు సూచించారు. ఈ పర్యటనలో కీటక శాస్త్ర విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. షహనాజ్ , కూరగాయాల విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ కత్తుల నాగరాజు, సుగంధ పంటల విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. విద్య పాల్గొన్నారు.

# విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన ఎమ్మెల్యే



నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్ న్యూస్ :కొల్లాపూర్ పట్టణం పిజి కాలేజ్ సమీపంలో నూతన ఎస్సీ గురుకుల జూనియర్ కళాశాలను ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఒక అసెంబ్లీ నియోజకవర్గంలో జూనియర్ కళాశాల ఉండటం చాలా గగనం కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవతో ఒక కొల్లాపూర్ నియోజకవర్గంలోనే సుమారు 7 జూనియర్ కళాశాలలు వస్తున్నయంటే విద్య పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఉన్న శ్రద్ధ స్పష్టంగా తెలుస్తుందన్నారు. నేను చదువుకుంటున్నప్పుడు కొల్లాపూర్‌లో ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాల , ఒ క ప్రైవేట్ కలాశాల ఉండేదని దానికి విపరీతమైన డిమాండ్ ఉండేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రతి విద్యార్థిపై సుమారు లక్ష రూపాయలు వెచ్చించి నాణ్యమైన విద్య అందిస్తున్నా ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి కూర్చొని సహపంక్తి భోజనం చేశారు. అనంతరం విద్యార్థినులు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ ఫోటోలు ఫోటోలు దిగుతూ కరచాలనం చేస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ప్రజాప్రతినిధులు, గురుకుల కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, అధికారులు, టీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కళాకారుడి కుటుంబానికి అండగా ఎమ్మెల్యే



నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్ న్యూస్ : బిజినపల్లి మండల కేంద్రానికి చెందిన తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుడు రాజు భార్య నీరంజనమ్మ గత కొన్ని రోజులుగా కిడ్ని , బ్రెయిన్ సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపుడుతన్నారు. ఆర్థిక పరిస్థితులతో మెరుగైన వైద్య చికిత్స చేయించుకోలేకపోయారు. ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి దృష్టికి తీసుకురావడంతో వెంటనే ముఖ్యమంత్రితో మాట్లాడి నిరంజనమ్మకు హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 6 లక్షల ఎల్ఓసీ లెటర్ మంజూరు చేయించి గురువారం రాజుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జానపద కళాకారుడు శివనాలుగు పాల్గొన్నారు.

# దళితులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

లింగాల, మేజర్ న్యూస్ : దళితులపై దాడికి పాల్పడిన కాంగ్రెస్ వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో టీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ మాకం తిరుపతయ్య మాట్లాడుతూ గురువారం రాత్రి మండల పరిధిలోని జీలుగు పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ర చ్చబండ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఎదుటనే కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంత మంది, అదే గ్రామానికి చెందిన మహిళలపై దాడి చేయడాన్ని ఖండిస్తున్నట్లు ఆయన అన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని, ఎమ్మెల్యే గువ్వల బాలరాజును విమర్శిస్తున్న సమయంలో టీఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు ప్రశ్నించడంలో తప్పేముందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ దాడి చేయడం తన నైజాన్ని మర్చిపోలేదని ఆయన విమర్శించారు. ప్రజల మధ్య కలహాలను సృష్టించి లబ్దిపొందానుకోవడం అవివేకమన్నారు. ఇలాంటి దాడులు, విమర్శలు కాంగ్రెస్ పార్టీ వారు మానుకోవాలని, లేకపోతే తాము కూడా తీవ్రంగా సమాధానం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. జీలుగు పల్లి సంఘటనకు సంబంధించి టీఆర్ఎస్ పార్టీకి చెందిన వారిపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని



పోలీసులను కోరారు. ఈ విషయంపై ఎస్ఐ రవిని వివరణ కోరగా కాంగ్రెస్ , టీఆర్ఎస్ పార్టీలు ఫిర్యాదు చేయడం జరిగిందని దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, టీఆర్ఎస్ జిల్లా నాయకులు కెటి. తిరుపతయ్య, హన్మంతునాయక్, శ్రీనివాస్‌యాదవ్ , మల్లేష్ , జేసిబి శ్రీను, టీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సేవా సమితి పేట ఇన్చార్జిగా భైరంకొండ రామచందర్

నారాయణపేట జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్:నారాయణపేట ముదిరాజ్ సేవా సమితి నియోజకవర్గ ఇన్చార్జిగా భైరం కొండ రామచందర్ ను కొరివి కృష్ణ స్వామి నియమించారు, రాష్ట్ర అధ్యక్షులు పిట్ల నగేష్ ముదిరాజ్ ఉత్తర్వులు జారీ



చేసినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నగేష్ వివరాలు తెలువుతూ ఈ నెల 19న సికింద్రాబాద్ జేబీఎస్ వద్ద కొరివి కృూఎష్ణ స్వామి ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ హాజరవుతున్నారు. నారాయణపేట నియోజకవర్గం నుండి అధిక మొత్తంలో ముదిరాజులు మరియు ప్రజలు హాజరుకావాలని కోరారు. నగర తొలి మేయర్ గ కొరివి కృూఎష్ణ స్వామి పేరు గడిచారని, బడుగు బలహీన వర్గాలకు సేవ చేశారని తెలిపారు. తన నియమకానకి సహకరించిన సేవా సమితి సభ్యులందరికి ముదిరాజులకు రామచందర్ కృూఎతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగం పాండు ముదిరాజ్, వైస్ ప్రెసిడెంట్ తోడేటి సత్యం, ముదిరాజ్ టిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు ఎస్.భగవాన్ ముదిరాజ్ పాల్గొనడం జరిగింది.

# విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలి : జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సరిత



గద్వాలరూరల్, మేజర్‌న్యూస్ : వసతిగృహాలు, కస్తూర్బా విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు ప్రభుత్వ మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సరిత అన్నారు. శుక్రవారం గద్వాల మండలంలోని గోనుపాడులో ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాల, జూనియర్ కళాశాలను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి తరగతి గదులను, విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను తనిఖీ చేశారు. గోనుపాడు కస్తూర్బాలో చదివిన విద్యార్థులు నేడు మంచి స్థానాల్లో ఉన్నారని, వారిని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు మంచిగా చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు మంచి విద్యాబోధన చేసి వారి బంగారు భవిష్యత్‌ను తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అనంతరం పాఠశాల రికార్డులను తనిఖీ చేశారు. అలాగే పాఠశాలకు ఫ్యాన్లు, టేబుళ్లు అందజేశారు. ఆవరణలో ఉన్న కంపచెట్లను తన సొంత నిధులతో తొలగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# కృష్ణ గోకులం పాఠశాలలో వరలక్ష్మి వ్రతం



నారాయణపేట జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్:నారాయణపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం రోజుకృూఎష్ణ గోకులం పాఠశాలలో వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. వ్రతంలో చిన్నారుల భక్తి పాటలతో అమ్మవారికి పసువ్ప, కుంకుమ, గాజులు, చందనం, వువ్వులు సమర్పించి వూజలు నిర్వహించి మహా మంగలహారతి విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు తీర్థప్రసాదావితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ ఉమాదేవి, కరస్పాండెంట్ కె. సుదర్శన్ రెడ్డి ఉపాధ్యాయులు మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్టు తిరుపతయ్య మృతి తీరని లోటు



నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్ న్యూస్ :తాడూరు మండల కేంద్రంలో వివిధ దినపత్రికలలో పని చేస్తూ తిరుపతయ్య వృత్తి ధర్మాన్ని నిబద్ధతతో నిర్వహించారని సీనియర్ జర్నలిస్టులు అబ్దుల్లా ఖాన్ , ముమ్మడి శేఖరాచారి, కొండకింది మాధవరెడ్డి, హకీం, కిషోర్ తదితరులు ఉన్నారు. శుక్రవారం అంబేద్కర్ కూడలి వద్ద జర్నలిస్టు తిరుపతయ్య మృతికి సంతాపంగా అనే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్యంతో చికిత్స పొందుతూ గురువారం రాత్రి తిరుపతయ్య మృతి చెందడం బాధాకరమన్నారు. జర్నలిజం వృత్తిలో తిరుపతయ్య ఎంతో ఓర్పుతో పని చేశారన్నారు. గ్రామీణ ప్రాంత సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకువస్తూ వృత్తి ధర్మంలో నిబద్ధతతో మెలిగారన్నారు. తిరుపతయ్య కుటుంబానికి అండగా ఉంటామని సీనియర్ జర్నలిస్ట్ టీయూడబ్ల్యూజే రాష్ట్ర సహాయ కార్యదర్శి అబ్దుల్లాఖాన్ అన్నారు. ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి తమ యూనియన్ ఆధ్వర్యంలో మీడియా అకాడమి చైర్మన్ అల్లం నారాయణతో మాట్లాడి లక్ష రూపాయల ఆర్థిక సహాయం, కుటుంబానికి నెలకు రూ. 3వేల పెన్షన్ పథకాన్ని వర్తింపజేసే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. తిరుపతయ్య కుటుంబానికి అండగా ఉంటామని ప్రభుత్వపరంగా సహాయ సహకారాలు అందించి ఆదుకునే విధంగా జర్నలిస్టులందరం ఐకమత్యంగా ముందుకు సాగుదామని పలువురు పిలుపునిచ్చారు. అంతకు ముందు తిరుపతయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు ఫోటో , విడియో జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు

# అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాలి

**- ప్రజలను మోసం చేస్తే సహించం - బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంతు యాదవ్**



కల్వకుర్తి మేజర్ న్యూస్ :అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాలని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంతు యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని కురుమిద్ద రోడ్డులో ఉన్న సాయిబాబా దేవాలయం వెనుక 746/ఈ/1 సర్వే నెంబర్లు గల నాలుగు ఎకరాలలో అధికార పార్టీకి చెందిన ఓ నేత అక్రమ వెంచర్ ఏర్పాటు చేసి అమాయక ప్రజలను మోసం చేస్తూ లక్షల రూపాయలు దండుకుంటున్నాడని సంతు యాదవ్ ఆరోపించారు, ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేయగా స్పందించిన కమిషనర్ వెంచర్ లో ఉన్న హద్దు రాళ్ళను తొలగించారు, ఈ అక్రమాలను ఖండించినందుకు సదర్ వ్యక్తి పోలీస్ స్టేషన్లో నాపై ఫిర్యాదు చేయడం జరిగిందని పేర్కొన్నారు,

అధికార పార్టీ నేత నకిలీ పత్రాలు సృూఎష్టించి అక్రమ వెంచర్ చేసి ప్రజలను మోసం చేస్తున్నాడని వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంతు యాదవ్ అధికారులను కోరారు, లేనియెడల బీజేవైఎం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో గణేష్, నవీన్, శివ, రవి, సాయి, వెంకటేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వరలక్ష్మి వ్రతం



నారాయణపేట జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్:నారాయణపేట జిల్లా కేంద్రంలో శ్రీ హంసవాని ఉన్నత పాఠశాలలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అర్చకులు రాఘువేందర్ రావు అధ్వర్యంలో మహిళ ఉపాద్యాయులు సుజాత, గౌతమి, సువర్ణ, సంగీత, ప్రియాంక, లావణ్య నోము ఆచరించారు. అదేవిధంగా టెన్త్ విద్యార్థులు అష్టలక్ష్మి వేషధారణ తో హాజరై వూజలు చేశారు. ఆది లక్ష్మి - శిరీషధన్య లక్ష్మి - చంద్రకళ ధైర్య లక్ష్మి - నందిని గజ లక్ష్మి - కవితసంతాన లక్ష్మి - మమత విజయ లక్ష్మి - నవనీతవిద్య లక్ష్మి - మీనాక్షిధన లక్ష్మి - కవితఈ కార్యక్రమంలో. కమిటీ సభ్యులు రాంరెడ్డి, రాజేష్, సంతోష్, తిరుపతి, నర్సింహులు, శ్రీనివాస్, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# చిన్నారులకు సంప్రదాయ కళలను నేర్పించాలి

నారాయణపేట జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్: చిన్నారుల్లో దాగివున్న సృూజనాత్మక శక్తిని వెలికితీసి సంస్కృూఎతి సాంప్రదాయ సంగీత కళలను నేర్పించి జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో ప్రతిభను చాటే విదంగా చిన్నారులను తీర్చిద్దాలని చిన్నారులు చదువుతో పాటు సంప్రదాయ కళలను నేర్చుకునేందుకు బాలకేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జ్ జిల్లా విద్యాశాఖాధికారి గోవిందరాజులు అన్నారు. శుక్రవారం జిల్లా విద్య శాఖాధికార్యాలయంలో నూతన ఇంచార్జ్ డీఈవో గోవిందరాజులును బాలకేంద్రం సిబ్బంది శాలువా జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంవో విద్యాసాగర్, బాల కేంద్ర సిబ్బంది మహి పాల్ రెడ్డి, సంగ నర్శింహులు, వసంత్ తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి





జడ్చర్ల మేజర్ న్యూస్ ః జడ్చర్ల మున్సిపల్ పరిధిలోని కావేరమ్మ పేటలో లో ఉన్న మైనారిటీ బాలికల పాఠశాలను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి శుక్రవారం సందర్శించారు. పాఠశాలలో నిన్న జరిగిన సంఘటన నేపథ్యంలో పాఠశాలను సందర్శించి బాలికల ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. నిన్న జరిగిన సంఘటన ఎంతో బాధాకరమైన కారణమైన పిఈటి టీచర్ను సస్పెండ్ చేశామని. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి తెలిపారు. అలాగే పాఠశాలలో ని తరగతి గదులను పాఠశాల ఆవరణ ను తిరిగి చూశారు. సంఘటన జరిగిన వెంటనే వైద్యులను అప్రమత్తం చేశామని మెరుగైన వైద్యం కొరకు డాక్టర్లకు ఆదేశాలు ఇచ్చామని ఆయన పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మైనారిటీ గురుకుల పాఠశాల లను ముఖ్యమంత్రి కేసీఆర్ తీర్చిదిద్దారని కొనియాడారు. ఈ పాఠశాల త్వరలోనే ఇంటర్మీడియట్ కళాశాలగా రూపుదిద్దుకోబోతున్నదని తరగతి గదుల విస్తరణ మరియు కళాశాలకు కావలసిన సామాగ్రి కొరకు అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. టిఆర్ఎస్ నాయకులు పాఠశాల ప్రిన్సిపల్ తదితర సిబ్బంది ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

## మొహర్రం పండుగ ఏర్పాట్లకు ఆర్థిక సహాయం



కల్వకుర్తి మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మార్చాల గ్రామంలో ఫీర్ల మసీదు వద్ద మొహరం పండగ ఏర్పాట్లకు శుక్రవారం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సమకూర్చిన ఐదువేల రూపాయల నగదు తన అనుచరుల ద్వారా నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నిజాముద్దీన్, వార్డు సభ్యులు భారతి సుధాకర్ రెడ్డి, మజీద్ కమిటీ అధ్యక్షుడు ఖాజామైనోద్దీన్, నిర్వాహకులు ఖాదర్, లాల్ మహమ్మద్, పాషా,షబ్బీర్, షరీఫ్, జమాలోద్దీన్, అవ గణేష్, యాదయ్య, తాంద్ర శ్రీను తదితరులు ఉన్నారు.

## పెరుగుతున్న ధరలు వెంటనే తగ్గించాలి

**-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయ్ కుమార్ రెడ్డి -పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి**



కల్వకుర్తి మేజర్ న్యూస్ : పెరుగుతున్న పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, నిత్యవసర ధరలు వెంటనే తగ్గించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారం పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు, అనంతరం ఆర్డీవో రాజేష్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్య ప్రజలకు నడ్డి విరిసేలా ధరలు ఆకాశానంటుతున్నాయని మండి పడ్డారు, రోజురోజుకు పెరుగుతున్న పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు తగ్గించాలని లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు రాపోతు అనిల్ గౌడ్, తర్నికల్ సర్పంచ్ పాండు గౌడు, బ్లాక్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షులు పర్షపాకుల శేఖర్, ఎస్టీ సెల్ అధ్యక్షులు దాస్య, నాయకులు గోపాల్, శ్రీధర్ రెడ్డి, ఆంజనేయులు, యువ నాయకుడు తోటపల్లి అనిల్ కుమార్, మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్, బండి సుదర్శన్, బాల్ సాయిలు, ఆరిఫ్, గణేష్ యాదవ్, మాలిక్, అమీర్, రహమాన్, సమ్మి బాయ్, వంశీ, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాల పర్యవేక్షణలో అధికారుల నిర్లక్ష్యం తగదు



- బిసి మేధావుల సంఘం అధ్యక్షుడు ఎన్.ప్రభాకర్
- లోపించిన అధికారుల పర్యవేక్షణ
- ఆందోళనలో విద్యార్థులు, తల్లిదండ్రులు

మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్ః బీసీ మేధావుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నాడు అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా బిసి మేధావుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్.ప్రభాకర్ మాట్లాడుతూ మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలోని బీసీ సంక్షేమ హాస్టల్ మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలు, అలాగే మైనార్టీ , ఎస్సీ, ఎస్టీ, గురుకుల పాఠశాలలో ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులు సూదూర ప్రాంతం నుండి చదువుకోవడానికి వస్తున్నారు. అక్కడ సరైన వసతులు లేక విద్యార్థులు ఎవరు చెప్పుకోకుండా ఎంతో బాధ పడుతున్నారని అన్నారు. అధికారులు, ప్రిన్సిపాల్ యొక్క వైఫల్యం ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ముందు కూడా అధికారులను శాఖమంత్రులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా ప్రతి గురుకుల పాఠశాలకు, సంక్షేమ హాస్టళ్లకు విద్యార్థుల యొక్క స్థితిగతులను వారి యొక్క విద్యాభ్యాసం పైన అందించే తినే బోజన వసతులపైన ఆరా తీసి నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం ప్రతి విద్యార్థికి అందజేయాలని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రతి జిల్లా కలెక్టర్‌కు అక్కడ ఉండి అధికారులతో కమిటీ వేయడం జరిగింది. కానీ ఇంతవరకు కలెక్టర్ గాని, సంబంధిత అధికారులు గాని ఎవ్వరూ కూడా హాస్టల్లో ఒక్కరోజు కూడా ఆ విద్యార్థుల యొక్క సమస్యలను అడిగి తెలుసుకోలేదని ఆవేదన వ్యక్తపరిచారు. కలెక్టర్ బంగ్లా కు దగ్గరగా ఉన్న హాస్టల్లో కూడా ఎంతో మంది అధికారులు అక్కడి నుంచి వెళ్తు ఉంటారు. వాళ్ల యోగక్షేమాల గురించి తెలుసుకునే నాథుడే కరువయ్యాడు. కోట్లు పెట్టి హాస్టల్లో మంచి విద్య, పౌష్టికాహారం, వసతులు, మంచి భోజనం ఉంటాయని విద్యార్థులను పంపిస్తే అక్కడ బాత్రుములు లేక ఎంతో మంది విద్యార్థులు బాధపడుతున్నారని ప్రభాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరి, మాలతి, శ్రావణి, పద్మ, హర్ష, రాజేందర్ పాల్గొన్నారు.

# పార్లమెంటులో వెంటనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించాలి

**బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి**

**పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి**

కల్వకుర్తి మేజర్ న్యూస్ :పార్లమెంటులో వెంటనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించాలని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితీ విజయ్ కుమార్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. శుక్రవారం తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ నాయకులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆరవ రోజుకు చేరుకుంది, ఈ సందర్భంగా వారు సంఘీభావం తెలుపుతూ మాట్లాడారు, ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలలోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు, ఈ సమావేశాలలోనే వర్గీకరణ చేయాలని లేని పక్షంలో ఉద్యమం తీవ్రం చేస్తామన్నారు, బిజెపి పార్టీ తెలంగాణలో అధికారంలోకి వస్తామని పగటి కలలు కంటున్నారని కల కలగానే మిగిలిపోతుందని హితవ్ పలికారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు అనిల్ గౌడ్, సీనియర్ నాయకులు గోపాల్, మాజీ వార్డ్ నెంబర్ ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ



యువ నాయకుడు తోటపల్లి అనిల్ కుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు పర్షపాకుల శేఖర్ మాదిగ, టైగర్ రాజు మాదిగ, మహబూబ్నగర్ జిల్లా కన్వీనర్ పోతుగంటి కృష్ణ మాదిగ, రంగారెడ్డి జిల్లా కన్వీనర్ దరువుల రాజు మాదిగ తలకొండపల్లి మండల మాజీ అధ్యక్షులు కృష్ణకుమార్ మాదిగా, విష్ణు మాదిగ, శివ మాదిగ, శ్రీకాంత్ మాదిగ, నాని మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకులు ఎర్ర శేఖర్





జడ్చర్ల మేజర్ న్యూస్ ః శుక్రవారం జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకులు ఎర్రశేఖర్ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి అనారోగ్యం బారిన పడ్డ విద్యార్థులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జడ సరిగా వేసుకోలేదని 200 గుంజీలు పిఈటి టీచర్ తీపియడమేంటని ప్రశ్నించారు. పి ఈ టి టీచర్ పాటు ప్రిన్సిపాల్ ని కూడా సస్పెండ్ చేయాలని డిమండ్ చేశారు. గ్రామీణ మైనారిటీ పేద విద్యార్థులు అంటే అంత చులకన భావం ఎందుకని ప్రశ్నించారు. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు ఏం చేస్తున్నారు అని ప్రశ్నించారు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామన్నారు.

## కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందు ఉంచుతాం

**- టిపిసిసి కార్యదర్శి ఎస్.వినోద్‌కుమార్ -కాంగ్రెస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ధర్నా**



మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్ః గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రస్తుతం నిత్యావసర ధరలు పెరిగి మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని టీపీసీసీ కార్యదర్శి ఎస్.వినోద్ కుమార్ విమర్శించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో తెలంగాణ చౌరస్తాలో నిత్యావసర ధరలు, గ్యాస్, డీజిల్, ధరల పెంపులు వ్యతిరేకంగా శుక్రవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వినోద్ కుమార్ మాట్లాడుతూ 75 ఏళ్ల స్వతంత్ర భారతంలో ఇలాంటి పరిస్థితులు ఎప్పుడు రాలేదని ఆరోపించారు. ప్రజలు కూరగాయలు కూడా కొనలేని పరిస్థితి ఎదురైందన్నారు. రోజు రోజుకు గ్యాస్ డీజిల్ ధరలు పెంచడంతో సామాన్య ప్రజల జీవనానికి ఇబ్బందులు ఏర్పడ్డాయని అన్నారు. ఏఐసిసి పిలుపుమేరకు ఈ నెల 19 నుండి చేపట్టాలని 75 కిలో మీటర్ల పాదయాత్రలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం ప్రజల ముందు ఉంచుతామని అన్నారు. ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ కూడా భారత్ జోడో యాత్రతో బిజెపి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తారని అన్నారు. కాంగ్రెస్ చేపట్టే ఉద్యమంలో ప్రజలు మద్దతు పలికి భాగస్వామ్యం కావాలని కోరారు. డిసిసి ఉపాధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, జిల్లా మహిళా అద్యక్షురాలు బెక్కరి అనిత మాట్లాడుతూ వెంటనే నిత్యావసరాల అదుపులోకి తీసుకురావాలని, ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో డిసిసి ఉపాధ్యక్షులు చంద్రకుమార్ గౌడ్, సంజీవ్ ముదిరాజు, టీపీసీసీ కార్యదర్శి నయిమొద్దిన్, జిల్లా మహిళా కాంగ్రెస్ అద్యక్షురాలు అనిత, జిల్లా మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు జహీర్ అక్తర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, నాయకులు మల్లు నరసింహారెడ్డి, సాయి బాబా, కంచిమి లక్ష్మణ్ అవెజ్, వెంకటయ్య, అజ్మత్ అలీ, రాములు యాదవ్, సుభాష్, వెంకటలక్ష్మి, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంవీఎస్ కళాశాల ప్రిన్సిపాల్ గా డా. కె.పద్మావతి



మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్ః ఎంవీఎస్ ప్రభుత అటనమాస్ డిగ్రీ కళాశాలకు నూతన ప్రిన్సిపాల్‌గా డా.కె.పద్మావతి శుక్రవారం నాడు పదవి బాధ్యతలు స్వీకరించారు. డాక్టర్ కే.పద్మావతి ఎన్టీఆర్ డిగ్రీ మహిళా కళాశాలకు రెండున్నర సంవత్సరాలు ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహించారు. కమిషనర్ కళాశాల విద్య తెలంగాణ వారు ఇచ్చిన ప్రకటన ఆధారంగా అటానమస్ ఎంవిఎస్ కళాశాలకు ప్రిన్సిపాల్‌గా నియమింపబడ్డారు. డా.పద్మావతి ఐదు సంవత్సరాలు ప్రిన్సిపాల్ గా కొనసాగుతారు. ఈ సందర్భంగా కళాశాల ఎఫ్ఏసి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.విజయ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి సత్యనారాయణ గౌడ్, బి.ఈశ్వరయ్య, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డా.పి.రాములు, కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, జి.కరుణాకర్ స్వర్ణలత, మరియు సీనియర్ అధ్యాపకులు బోధనేతర సిబ్బంది పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. డా.కేపద్మావతి మాట్లాడుతూ రాష్ట్రంలో అతిపెద్ద డిగ్రీ కళాశాలలో ఒకటైన ఎంవీఎస్ కళాశాల కు ప్రిన్సిపాల్ గా రావడం సంతోషకరమని అన్నారు. డా.కె.పద్మావతి ఎంవీఎస్ కళాశాల పూర్వ విద్యార్థి కావడం గమనార్హం. కళాశాలను మరింత అభివృద్ధి పథంలో తీసుకుపోవడానికి అందరి సహయ సహకారాలు అందించాలని అన్నారు. ఎంవీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మొదటి మహిళా ప్రిన్సిపాల్‌గా డా.కే .పద్మావతి, నియామకం పట్ల కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు హర్షం వ్యక్తపరిచారు.

## వ్యాధులపట్ల అప్రమత్తత అవసరం



మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్ : ఫ్రైడే-డ్రై డే కార్యక్రమంలో భగంగా శుక్రవారం నాడు వార్డు నెంబర్ 21 పాత పాలమూరు ఏరియాలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆధ్వర్యంలో వార్డు లో పర్యటించారు. నిలువ నీరును పారబోసి దోమల పెరుగుదలను అరికట్టడంలో ప్రజలు భాగస్వాములవ్వాలని అన్నారు. డ్రైనేజీ కాలువలో దోమలార్వా నియంత్రణను పిచికారీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కేసీ నరసింహులు, మున్సిపల్ కమిషనర్ డి.ప్రదీప్ కుమార్, వార్డు అధికార ప్రతినిధి నవకాంత్, వార్డ్ ఆఫీసర్ మధు, సానిటరీ జవాన్ శ్రీను, రిసోర్స్ పర్సన్లు, ఆశా వర్కర్లు, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## ఇంటింటా ఇన్నోవేటర్ 2022 దరఖాస్తు గడువు పెంపు



మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్ః నిజజీవిత సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటా ఇన్నోవేటర్ 2022 దరఖాస్తు గడువును ఈనెల 10 వరకు పొడిగించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ శుక్రవారం నాడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినూత్న ఆలచనలను ఆవిష్కరణను ప్రోత్సాహించేలా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని విద్యార్థులతో పాటు అన్ని వర్గా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆసక్తి గల వారు వారి యొక్క ప్రదర్శనకు సంబంధించి రెండు నిమిషాల వీడియో, నాలుగు ఫోటోలు , ఆరు వ్యాక్యాలతో కూడిన వివరణ, ఇన్నోవేటర్ బయోడేటా మొదలగు వివరాలను వాట్సాప్ ద్వారా 9100678543 నెంబర్‌కు పంపాలని తెలిపారు. పంపిన వాటిలో ఉత్తమంగా ఎన్నికైన వాటికి స్వాతంత్ర దినోత్సవం రోజున నిర్వహించే ప్రదర్శనలో జిల్లా కలెక్టర్ చే ప్రశంసా పత్రం అందించనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు జిల్లా సైన్స్ అధికారి బి.శ్రీనివాసులు 889715501 ను సంప్రదించవచ్చు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



కల్వకుర్తి మేజర్ న్యూస్ : నియోజకవర్గ పరిధిలోని తల కొండపల్లి మండలం దేవుని పడకల్ గ్రామ పంచాయతీలో కడామోని ఆగమయ్య అకస్మాత్తుగా మృా ఎతి చెందారు. స్థానిక గ్రామ సర్పంచ్ ద్వారా విషయం తెలుసుకున్న తలకొండపల్లి జడ్పీటీసి సభ్యులు ఉప్పల ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ దహన సంస్కారానికి 3వేల రూపాయలు తన అనుచరుల ద్వారా అందజేయడం జరిగింది, అదేవిధంగా స్థానిక గ్రామ సర్పంచ్ కాడమోని శ్రీశైలం 5వేల రూపాయలు అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు మూడావత్ రఘు నాయక్, అంబాజీ, క్రిష్ణయ్య, రమేష్ ,శ్రీను ,నర్సింహా, సత్తయ్య , సాయిలు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ జిల్లా 17వ మహాసభలను విజయవంతం చేయండి : జిల్లా కార్యదర్శి సి.రాజు



మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్ః ఈనెల 11న ఎఐఎస్ఎఫ్ మహబూబ్‌నగర్ జిల్లా 17వ మహాసభలు జిల్లా కేంద్రంలో నిర్వహించే మహాసభలను విజయవంతం చేయాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సి.రాజు పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు ఎఐఎస్ఎఫ్ జిల్లా మహసభల కరపత్రాలను ఎఐఎస్ఎఫ్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం 1936 ఆగస్టు 12న ఏర్పడి భారతదేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా భారతదేశ స్వాతంత్రం కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన ఘనత ఏఐఎస్ఎఫ్ దక్కిందని, అనేకమైన విద్యారంగ సమస్యల కోసం నిరంతరం విద్యార్థుల పక్షాన ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశలో ఏఐఎస్ఎఫ్ పోరాడుతుందని అన్నారు. నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యావ్యతిరేక విధానాలు అవలంభిస్తూ విద్యారంగంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించడం లేదని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఎఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ నిరంతరం పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా అద్యక్షుడు లక్ష్మణ్, టౌన్ సెక్రెటరీ సునీల్, శివ, సంతోష్, పాల్గొన్నారు.

## భవన నిర్మాణం కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### కార్మికుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటయ్య



మిడ్జిల్ మేజర్ న్యూస్ః కష్టాన్ని నమ్ముకుని పనిచేస్తున్న భవనకార్మికుల సమస్యలు ప్రభుత్వం పట్టించుకోవాలని భవన కార్మికుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటయ్య అన్నారు. శుక్రవారం మిడ్జిల్ మండల కేంద్రంలో భవన కార్మికుల సంఘం జెండాను మండల కార్మికులతో కలిసి ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో 20 లక్షల మంది భవన కార్మికులు ఉన్నారని 15 లక్షల మందికి మోటార్ సైకిల్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవన కార్మికులందరికి ఇన్సూరెన్సు కార్డులు ఇవ్వాలని 50 సంవత్సరాల నిండిన ప్రతి కార్మికుడికి 5000 పించన్ ఇవ్వాలని తెలిపారు. పనిచేస్తూ ప్రమాదంలో చనిపోయిన కార్మికులందరికి కూడా ప్రభుత్వం 20 లక్షల ఇన్సూరెన్సు ఇవ్వాలని అన్నారు. అర్హులైన వారందరికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీను, గిరి, రామకృష్ణ, వెంకటయ్య, కృష్ణారెడ్డి, శేఖర్, నరసింహ, చంద్రమౌళి, పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావొద్దు

### -వాహనదారులకు అవగాహన కల్పించిన సాయుధ దళ డీఎస్పీ, ట్రాఫిక్ ఎస్ఐ



గద్వాల, మేజర్‌న్యూస్ : వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడొద్దని సాయుధ దళ డీఎస్పీ ఇమ్మానియేల్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ట్రాఫిక్ కౌన్సిలింగ్ కేంద్రంలో వివిధ మండలాల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారికి సాయుధ దళ డీఎస్పీ ఇమ్మానియేల్, ట్రాఫిక్ ఎస్ఐ విజయభాస్కర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, మిమ్మల్ని నమ్ముకుని ఓ కుటుంబం ఉందన్న విషయాన్ని గుర్తుంచుకుని వాహనాలు నడపాలని సూచించారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, వాహన సంబంధ దృవపత్రాలు కలిగి ఉండాలని, అలాగే రోడ్డు నిబంధనలు తెలుసుకుని జాగ్రత్తగా వాహనాలు నడుపుతూ గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. రోడ్లపై ప్రజలకు ఇబ్బందులు కలిగించేలా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం వాహనదారులతో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు శివకుమార్, రమేష్, గోపాల్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల ను సందర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షులు వీర బ్రహ్మాచారి





జడ్చర్ల మేజర్ న్యూస్ః జడ్చర్ల లోని మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలను శుక్రవారం బిజెపి జిల్లా అధ్యక్షుడు వీర బ్రహ్మాచారి సందర్శించారు. ఈ సందర్భంగా నిన్న జరిగిన సంఘటన గురించి ప్రస్తావిస్తూ చికిత్స పొందుతున్న బలికల ఆరోగ్యాన్ని గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను మానసిక శోభకు గురిచేసిన ఉపాధ్యాయుల పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఇలాంటి సంఘటనలను జరుగుతున్న చోద్యం చూస్తూ కూర్చున్నారని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. సమాజంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తో గౌరవ మర్యాదలతో ఉండాలని సూచించారు. పైశాచికంగా ఉండరాదని హెచ్చరించారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకొని పిఈటి ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. భాజపా నేతలు సామ నాగరాజు, కుమ్మరి రాజు, పిట్టల నరేష్ తదితర బిజెపి నేతలు వీరబ్రహ్మాచారి వెంట ఉన్నారు.

## పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ధర్నా



జడ్చర్ల మేజర్ న్యూస్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్ డీజిల్ ధరలను పెంచినందుకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జడ్చర్ల లోని సిగ్నల్ గడ్డ రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ మాట్లాడుతూ పెట్రోల్ డీజిల్ రేట్లను విపరీతంగా పెంచి సామాన్యుడి నడ్డి విరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టీపీసీ పిలుపు మేరకు పెంచిన ధరలకు నిరసనగా ధర్నా చేపట్టినట్టు ఆయన పేర్కొన్నారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. సామాన్యుడు బ్రతకలేని పరిస్థితి నెలకొనదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే నిత్యావసర వస్తువులపై పెట్రోల్ డీజిల్ పై పాల ఉత్పత్తులపై ధరలకు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు దళితులకు వరం లాంటిది : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



జడ్చర్ల మేజర్ న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన దళిత బంధు కార్యక్రమం దళిత సోదరులకు వరం లాంటిదని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం వల్లూరు గ్రామంలో మాసయ్య అనే దళిత సోదరునికి దళిత బంధు స్కీం కింద కారు మంజూరు కాగామాసయ్యకు కారును అందజేస్తూ దళితులు దళిత బంధు స్కీం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. దళిత బంధు స్కీం ద్వారా దళితులు ఆర్థికంగా బలోపేతం అవుతారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అర్హులైన దళితులకు ఆయా స్కీముల ద్వారా దళిత బంధు ఫలాలను అంది పుచ్చుకోవాలని కోరారు. ఈ సందర్భంగా దళిత బంధు ద్వారా కారు పొందిన మాస కుటుంబం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే గ్రామ దళితులు లక్ష్మారెడ్డికి రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## 12వ రోజుకు చేరిన వీఆర్ఏల సమ్మె

### వీఆర్ఏ జేఏసీ మండల చైర్మన్ చెన్నకేశవులు



దేవరకద్ర మేజర్ న్యూస్ : మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలో మండల తాసిల్దార్ కార్యాలయం ముందు 12వ రోజుకు చేరిన నిరవధిక సమ్మె కొనసాగుతుంది. వీఆర్ఏ జేఏసీ మండల చైర్మన్ చెన్నకేశవులు వరలక్ష్మి వ్రతం శుక్రవారం నాడు ఆయన వీఆర్ఏల నిరవధిక సమ్మెలో మాట్లాడుతూ వీఆర్ఏలకు పే స్కేలు అమలు చేయాలని అర్హులైనటువంటి వీఆర్ఏలకు ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. 55 ఏళ్లు పైబడిన వీఆర్ఏలకు వారసులకు ఉద్యోగాలు కల్పించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏలకు ఎలాంటి షరతులు లేకుండా ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ అన్నారు. ఈ కార్యక్రమంలో సహదేవుడు, కృష్ణయ్య ,ఆనందు, వెంకటేష్ ,కళ్యాణి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# అక్రమార్కుల వల్ల డిపో రోడ్డు కుచించుకుపోతోంది

**▶▶ రోడ్డుపై ట్రాన్స్‌ఫార్మర్లు, టిఫిన్ సెంటర్లు ఏర్పాటు చేసిన పట్టించుకోని అధికారులు**

**▶▶ ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న ప్రజానీకం ▶▶ అఖిలపక్ష ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్**



రోడ్డుపైనే పార్కింగ్ చేసిన దృశ్యం

వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ ః కొందరు అక్రమార్కుల వల్ల 80 ఫీట్ల రోడ్డు 30 ఫీట్లకు కుచించుకుపోతోందని అలాగే రోడ్లపై టిఫిన్ సెంటర్లు వెలువడటం వల్ల ట్రాఫిక్ సమస్యలు ఏర్పడి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అఖిలపక్ష ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్ నుండి డిపో రోడ్డుకు గతంలో సుందరీకరణ పేరిట షాపుల ముందు మెట్లు, ర్యాంపులు తొలగించి 80 ఫీట్ల వెడల్పు రోడ్డును ఏర్పాటు చేస్తే కొందరు అధికార పార్టీ నాయకుల పంచన చేరి పార్కింగ్‌కు వదలకుండా ఆసుపత్రులు, వ్యాపార సముదాయాలు నిర్మించి రోడ్డుపైనే ట్రాన్స్‌ఫార్మర్లు బిగించడం వల్ల 30 ఫీట్లకు కుచించుకుపోతోందని ఆరోపించారు. ఆసుపత్రులకు వచ్చేవారు, షాపింగులు చేసేవారు తమ వాహనాలను రోడ్లపై నిలుపాల్సి వస్తోందని దీంతో తీవ్ర ట్రాఫిక్ సమస్య ఏర్పడి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు అక్రమార్కులు రాజకీయ పలుకుబడి కలిగి రోడ్లను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు నిర్మిస్తే వాటి ముందు ప్రజలు వాహనాలు నిలిపి షాపింగ్ చేసే క్రమంలో పోలీసులు వారి వాహనాలకు జరిమానాలు విధిస్తున్నారని కొందరు స్వలాభం కోసం నిర్మించుకున్న భవనాలను వదిలి ప్రజలపై జరిమానాల భారం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇకనైనా డిపో రోడ్డును 80 ఫీట్ల రోడ్డుగా సుందరీకరించి ప్రజలకు సౌకర్యవంతంగా తీర్చిదిద్దాలని మంత్రి నిరంజన్‌రెడ్డి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషలకు అఖిలపక్ష ఐక్య వేదిక తరపున విజ్ఞప్తి చేస్తున్నామని

## సబ్ సెంటర్ పనులను వెంటనే పూర్తి చేయాలి : కలెక్టర్ శ్రీహర్ష




గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్ : జిల్లాలో నిర్మిస్తున్న సబ్ సెంటర్ల పనులను ఈ నెల 15వ తేదిలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీహర్ష ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేటులోని సమావేశపు హాలులో పంచాయతీ రాజ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు మనబడి కింద చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, పాఠశాల పనుల ప్రగతిని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. జిల్లాలో గుర్తించిన ప్రభుత్వ పాఠశాలలో విద్యుత్ పనులు, ఫ్లోరింగ్ డైనింగ్ హాల్ పనులకు సంబంధించిన పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పాఠశాలల్లో చిన్న చిన్న మరమ్మతు పనులు పూర్తి చేసి మౌళిక వసతులు కల్పించి ఆదర్శవంతమైన పాఠశాలలుగా తీర్చిదిద్దాలని అన్నారు. అప్పుడే విద్యార్థుల విద్యాబోధన విధానం మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. పాఠశాలల్లో చేపట్టే అభివృద్ధి పనులను స్థానిక సర్పంచు, ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్లు, ఇంజనీరింగ్ విభాగం భాగస్వాములై పారదర్శకంగా పనులు పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈఇ సమత, డిఈఈ, ఈఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను అన్ని విధాలా దోచుకొంటున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు

**-ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా.**



నారాయణపేట జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్: పెరుగుతున్న నిత్యవసర అదుపు చేయకుండా అన్ని వస్తువులపై జిఎస్టీ విధించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను లూటీ చేస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు ధ్వజమెత్తారు. ఎఐసిసి మరియు టీపీసీసీ పిలువు మేరకు డీసీసీ అధ్యక్షులు కుంభం.శివకుమార్ రెడ్డి ఆదేశాలతో నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ (ధర్నా చౌక్) ఎదుట శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ దేశంలో తీవ్రమైన ఆర్థిక మాంద్యం ఏర్పడిందన్నారు. అడ్డగోలుగా పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను పెంచడమే కాకుండా ప్రతి నిత్యావసర వస్తువుల ధరలపై అన్యాయంగా జిఎస్టీ వేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల బతుకులను అతలాకుతలం చేస్తున్నాయన్నారు. ఇంటికో ఉద్యోగం అంటూ రాష్ట్ర ప్రభుత్వం, సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేశారన్నారు. అగ్నిపథ్ పథకాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెరాస,బీజేపీ ప్రభుత్వాలు కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కుండపోతగా వర్షాలు కురిసి వరదలు వచ్చి ప్రజలు అష్టకష్టాలు పడుతున్నా అదుకోకుండా తెరాస,బిజెపి ప్రభుత్వాలు ఈడి ని అడ్డంపెట్టుకుని ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలను అక్రమంగా చేర్చుకొంటూ నీచ రాజకీయాల్లో బిజీగా ఉన్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచి నిత్యావసర వస్తువులతో పాటు పెట్రోల్, డీజిల్, గ్యాస్ సిలిండర్,బస్సు,కరెంటు చార్జీలు తగ్గించే వరకు కాంగ్రెస్ పార్టీ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం నారాయణపేట మండల డిప్యూటీ తహసీల్దార్ నారాయణ కు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు జి.సుధాకర్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎండి.గౌస్,నారాయణపేట, ధన్వాడ, దామరగిద్ద మండలలా అధ్యక్షులు సదాశివరెడ్డి,నరహరి ముదిరాజ్, బాల్ రెడ్డి,కౌన్సిలర్ ఎండి.సలీం, సుజేంద్ర శెట్టి,లిఖి రఘుబాబు,మహిమూద్ ఖురేషి,జలీల్, శ్రీనివాస్, చిట్టెం. రాఘు వేంద్ర, ఇర్ఫాన్, సీతారాం రెడ్డి,రవికుమార్ చారి,ఆనంద్,లక్ష్మయ్య గౌడ్,ఖాదర్, ఖాన్ సాబ్, జట్ల ఆనంద్ గౌడ్,హిరమాన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవరి మల్లప్ప జన్మదిన వేడుకలు



మక్తల్, మేజర్ న్యూస్ ః తెలంగాణ ఉద్యమకారుడు రాష్ట్ర ట్రేడింగ్ ప్రమోషన్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ దేవరి మల్లప్ప జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మక్తల్ మండల పరిధిలోని గుడిగండ్ల గ్రామం శుక్రవారం ఉదయం వారి నివాసంలో మక్తల్ శాసన సభ్యులు చిట్టెం రాంమోహన్‌రెడ్డి శాలువా గజమాలతో సన్మానించి కేక్ కట్ చేయించారు. అనంతరం వారికి కేక్‌ను తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి. నర్సింహగౌడ్ , టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు , కొత్త శ్రీనివాస్ గుప్తా, కె. అంజనేయులుగౌడ్, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, మక్తల్ పట్టణ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి, మాగనూర్ మండల అధ్యక్షుడు ఎల్లారెడ్డి, మక్తల్ టీఆర్ఎస్ నాయకులు కావలి తాయప్ప , చందాపూర్ ఆశోక్‌గౌడ్,కృష్ణయ్యగౌడ్ , కురుమ సంఘం నాయకులు నాగరాజు, ఎల్లలింగ పూజారి కురుమయ్య పాల్గొన్నారు.

## స్టాంపు ముద్రణ యంత్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



అయిజ, మేజర్ న్యూస్ ః అయిజ పట్టణానికి చెందిన రిపోర్టర్ రాజు నారాయణ స్టాంపువెండర్గా అవకాశం కల్పిస్తూ ముద్రణ యంత్రాన్ని మంజూరు చేసింది. ఈ యంత్రాన్ని ఎమ్మెల్యే అబ్రహం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా సకాలంలో రుణాలు పొందుటకు, ప్రభుత్వ స్టాంపు డ్యూటీ చెల్లింపు ప్రక్రియ సత్వరమే నిర్వహించుకునేందుకు ప్రభుత్వం స్టాంపు వెండర్లను ఏర్పాటు చేస్తోందన్నారు. తెలంగాణ ప్రభుత్వం మొట్ట మొదటిసారిగా జోగులాంబ గద్వాల జిల్లాలోని బ్యాంకు రుణాలు కోసం తాపత్రయపడే లబ్దిదారులు ఫైనాన్స్ కార్యాలయాల చుట్టూ, రిజిస్ట్రేషన్ ఆఫీసు చుట్టూ తిరిగి సమయం వృధా చేసుకోకుండా ఈ ముద్రణ యంత్రం ద్వారానే స్టాంపులను పొందేందుకు అవకాశం లభిస్తుందన్నారు. జిల్లాలోని బ్యాంకుల ద్వారా రుణాలు పొందే అశావాహులు, ప్రభుత్వ స్టాంపు డ్యూటీ చెల్లింపుదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల చైర్మన్లు, వైస్ చైర్మన్లు, వివిధ వార్డుల కౌన్సిలర్లు , వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు , టీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేరడగం గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు



మాగనూరు, మేజర్ న్యూస్ ః పండంటి బిడ్డ పుట్టిన అరంగంటలోపే తల్లిపాలు బిడ్డకు పట్టాలని నేరడగం సర్పంచ్ ఆశోక్ గౌడ్, ఎంపీటీసీ ఎల్లారెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ యాదమ్మ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పెగడబండ, నేరడగం గ్రామాల్లో తల్లి పాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్‌వైజర్ యాదమ్మ మాట్లాడుతూ బిడ్డ పుట్టగానే మురుగు పాలు తాగించాలని ఆరు మాసాల బిడ్డ ఎదుగుదల కోసం పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం గిరిజ , అంగన్‌వాడీ టీ చర్లు ఆశమ్మ, సుశీల, గ ర్భిణీ స్త్రీలు , బాలింతలు లబ్దిదారులు తదితరులు ఉన్నారు.

## విజ్ఞాన యాత్రకు బయలుదేరి వెళ్లిన ఉద్యానవన రైతులు



వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ ః ఉద్యాన పంటలపై రైతులకు అవగాహన కలిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు విజ్ఞాన యాత్రకు జిల్లాలోని పలువురు రైతులు శుక్రవారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా రైతులు ఉద్యాన పంటలపై మక్కువ చూపాలని జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. మహారాష్ట్రలోని బారామతి జిల్లాలో సహకర చక్కెర కార్మాగారాలు, రైతు సహకార సంఘాల పరిశీలన చేయాలని, అక్కడ విజయవంతంగా నడుస్తున్న రైతు సహకార సంఘాలు పరిశీలించాలని తెలిపారు. ఒక్కో సహకార సంఘంలో 10వేల నుండి 25వేల మంది రైతులు ఉన్నారని తెలిపారు. పంటల సాగు నుండి పంట దిగుబడి, మార్కెటింగ్ , పరిశ్రమల నిర్వహణ వరకు రైతు సహకార సంఘాల కనుసన్నలలోనే జరుగుతుందని అన్నారు. రైతు సహకార సంఘాలపై తెలంగాణ రైతాంగానికి అవగాహన కోసమే ఈ యాత్ర నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మహారాష్ట్రలోని బారామతిలో 70 మంది వనపర్తి జిల్లా ఉద్యాన రైతుల విజ్ఞాన యాత్ర విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.